6) భైరవి

ప॥ దైవమా నీమాయ తలమొ లెఱగనీదు। కావరపువిశయాలకట్లు వదలవు॥

****************************************************************************************************



****************************************************************************************************

చ॥ గక్కున బెరిగివచ్చీ కాలము మీదమీద। వొక్కనాటి కొక్కనాటి కొత్తు కొత్తుక।
నిక్కి తుమ్మిదలవంటి నెరులెల్లా దెల్లనాయ। కక్కరమాయ మేను కాంక్షలూ నుడుగవు॥
చ॥ చిన్ననాడు మోహించినాచెలులు నేజూడగానే। పన్నినవయసుమీరి ప్రౌఢలైరి।
వన్నెకుబెట్టినసొమ్ము వడి రాసి యెత్తుదీసె। మున్నిటివే వెనకాయ ముచ్చటా దొలగదు॥
చ॥ సిగ్గులెల్లా బెడబాసె చేరి యవ్వరు నవ్వినా। యెగ్గుపట్టదు మనసు యెఱుకతోనే।
నిగ్గుల శ్రీవేకటేశ నీవు నన్ను నేలుకొని। దగ్గరి నాలోనుండగా తలపూ గైవాలదు॥